భూమిక

ఇరువదవ శతాబ్దపు ఉత్తరార్ధంలో ఒక రోజు ఉదయం ఏడు గంటలవేళ భారతదేశంలోని ఒక పెంకుటింటి గుమ్మంలో మధ్యతరగతి మహారాజూ, యువరాజూ నిలబడి 'పెద్దమ్మా' అని ఏక గ్రీవంగా కేక వేశారు.

పెరట్లో చెంబులు తోముకుంటున్న పేదరాసి పెద్దమ్మ వచ్చి తలుపు బార్లా తీసింది. మహారాజూ యువరాజూ లోపలికి వెళ్ళారు. పెద్దమ్మకి చెరో పక్కా చేరి చెరో చెవిలో చెరో రహస్యం చెప్పారు. పెద్దమ్మ ఇద్దరికీ చెరో చిరునవ్వు ఇచ్చింది.

మహారాజు ఇచ్చిన ఇత్తడి చెంబులో యువరాజు ఇచ్చిన ఫౌంటెన్ పెన్ పడేసి, లోపలికి చక్కా పోయింది. మహారాజూ యువరాజూ ఎడమొహం పెడమొహం పెట్టి ఎదురెదురు గోడలు చూస్తూ నించున్నారు.

మహారాజు పేరు ఎన్. జి. ఓ. యువరాజు పేరు పి. హెచ్. డి. అంటే ప్లాట్ ఫారం హీరో డిసిగ్నేట్. ఈ సంక్షిప్త సంకేతాన్ని యువరాజు స్వయంగా తయారుచేసి తగిలించుకున్నాడు. దీనికి గర్వంగా వివరణ చెబుతాడు. అతని హితాభిలాషులూ, పరిచితులూ, మిత్రులూ, దూరపు చుట్టాలూ తరచుగా - వీలైనంత తరచుగా అతడి దరిద్రాన్ని జ్ఞాపకం చేస్తారు. అతను భోజనం చేసి ఎన్నాళ్ళయిందో చెప్పేస్తారు. ఈ బాధ తప్పించుకోడానికీ, ఏడుపుని నవ్వుగా మార్చుకోడానికీ యువరాజు పి. హెచ్. డి. బిరుదు తగిలించాడు.

ఎన్. జి. ఓ. మహారాజుధోరణి వేరు. గిట్టేనాటికి కావలసిన మూడడుగుల నేల కోసం ఈయాతనలు తప్పవు. చేతికి నూనె రాసుకోకుండా అప్పడాలపిండితో ఆట లాడబోతే సంసారం ఇలా అంటుకుంది. అంచేత ఆపిండి వదలదు. కాబట్టి దానికోసం పబ్లీకున దుఃఖపడినా రహస్యంగామాత్రం అసలుపిండే కాగు గదా, చేతులే లేవనుకొని సంతోషం తెచ్చుకోడానికి తిప్పలుపడతాడు. ఈ మహారాజు అనుగ్య యువరాజే. విధివశాత్తూ ఐదేళ్ళ క్రితం పట్టాభిషేకం జరుపబడింది...

ఎన్. జి. ఓ. ని చూసి పి. హెచ్. డి. నేరం చేసినట్టు బాధబడుతున్నాడు.

పేదరాసి పెద్దమ్మ నడ్డి తిప్పుకుంటూ నవ్వుకుంటూ వచ్చింది. ఇద్దరూ గుడ్లు

ముళ్ళపూడి
వెంకటరమణ

మిటకరించి చెరోపక్కా చేరారు. గుట్టుగా చెరో చేతిలో చెరో రూపాయీ ఉంచి గుప్పిళ్లు మూసింది పెద్దమ్మ.

కళ్ళతో సాష్టాంగ నమస్కారం చేసిన ఎన్. జి. ఓ. ని చూసి తనమీద తనే జాలి పడ్డాడు పి. హెచ్. డి.

ఎన్. జి. ఓ. మహారాజూ, పి. హెచ్. డి. యువరాజూ నిశ్శబ్దంగా నడచి బజారు రోడ్డుకి వచ్చారు. ఆగారు. యువరాజే ముందు పలకరించాడు. "అయ్యా మీరు ఎటువెళతారో చెప్పండి, నేను రెండో వేపు వెళ్తాను."

మహారాజు అర్థం చేసుకున్నాడు. కృతజ్ఞత పారబోశాడు. "అబ్బే, మీ ఇష్టం. మీరే నిర్ణయించుకోండి. నేనే రెండో వేపు పోతా."

"అబ్బెబ్బే తమరు పెద్దలు."

"అయితే సరే. నేను అటు పెద్దబజారుకి వెళ్తా" అన్నాడు మహారాజు సిగ్గుపడుతూ.

"చిత్తం నేను ఇటు చిన్నచెరువు వేపు వెళ్తా."

"సెలవండి."

"సెలవు"

పరస్పరం మెచ్చుకుంటూ ఇద్దరూ చెరో వేపూ నడిచారు.

బజారు రోడ్డు గంటస్తంభం దగ్గర వీడ్కోలు చెప్పుకున్నారు. మహారాజు కుడివైపూ యువరాజు ఎడమవైపూ బయలు దేరారు—

యువరాజు ఒకాయొకని కాఫీ హోటలుకి వెళ్ళాడు. దర్జాగా ఇడ్లీ కాఫీ పుచ్చుకున్నాడు. ప్రొప్రయిటరు ముందు బిల్లు పడేసి అరువు చెప్పాడు ధీమాగా. కథ చెడిస్తే జేబులో రూపాయి ఉందిగా...

"అసలు జేబులో రూపాయి ఉంది కాబట్టే, కథ అక్కడా ఇక్కడా కూడా అడ్డం తిరగలేదు" అనుకున్నాడు యువరాజు.—హోటలు దాటివచ్చి, 'ఇచ్చట అరిచి చచ్చినా అరువు ఇవ్వబడని' రావ్స్ స్పెషల్ హైక్లాసు కిళ్ళీ కొట్టులోంచి ఒకటేసి పుచ్చుకున్న అరువు కిళ్ళీ నములుతూ, అరువు సిగరెట్టు పీలుస్తూ...

యువరాజుకి తట్టుకోలేనంత హుషారుగా ఉంది. 'ప్రపంచంలో మనుషులు మంచివాళ్ళే పాపం' అనుకున్నాడు. ఝూంమని రామమోహన గ్రంథాలయానికి వెళ్ళి ఓ మూల కుర్చీ దగ్గరకుచేరి 'పంచవర్ణ ప్రణాళిక' మీద పడి నిద్రపోయాడు.

మహారాజు కథ

ఇక కుడివేపు బయల్దేరిన మహారాజు ఇలాటి పనులేవీ చెయ్యలేదు. చెయ్యడు కూడా.

"అతనికేం; ఒంటరిపక్షి. విచ్చలవిడిగా



"బస్సేం కర్మం? విమానం ఎక్కించేస్తా" అంది పెద్దకాకి.

తిరుగుతాడు. ఉంటే తింటాడు లేపోతే మానేస్తాడు హాయిగా. నాకు బోలెడుకుంది మార్బలం ఉందాయె. అతనిలా నాకెలా చెల్లుతుంది?" అనుకున్నాడు మహారాజు, పెద్ద పెద్ద అంగలు వేసి నడుస్తూ, ఈలపాటకి అడుగులు లయ కలుపుతూ.

ఎన్. జి. ఓ మహారాజు ఎప్పుడు పడితే అప్పుడు ఈలవెయ్యడు-వేసినారాదు. నెలకో సారి ఈలపాట పాడతాడు తన్మయుడై. ఇది జరిగేది ఒకటో తారీఖు సాయంకాలం ఇంటికి వెళ్ళేవరకే. ఆ తరువాత నెల మధ్యలో ఒకటీ రెండూ అప్పుచేస్తే ఈల వేస్తాడు. పుట్టి మునిగే అప్పులున్నాయి. కొత్తవి పుట్టడంలేదు. అందువల్ల పావలా అప్పు దొరికినాకూడా ఏదో మాటవరసకి, సాంప్రదాయంకోసం అన్నట్లు ఈల వేస్తాడు.

మహారాజు ఈలవేస్తూనే ఆలోచిస్తున్నాడు. ముందర ఈపూటకి బియ్యం చూడాలి. చూడ్డానికేముంది. డబ్బుందిగా. పనిలోపని ఓ పదలం బంగాళదుంపలు పట్టుకుపోతే మంచిది. పిల్లలు మొహం వాచి ఉన్నారు. పాపం ఓ ముద్దూ ముచ్చటా ఎరగరు వెత్తికుంకలు.

బియ్యం కొట్లోకి ప్రవేశించాడు మహారాజు.

"అక్కుళ్ళెలా యిస్తున్నారండి?"

"శేరు రూపాయిన్నర యిచ్చాముండి"

"శేరు సరేలెండి. బస్తా ఎలాగంట?"

షావుకారు చెప్పాడు.

"అబ్బే! మీరు బొత్తిగా తెలీనివాళ్ళకి చెప్పినట్టు చెప్తున్నారు."

"సరిలెండి. తమరి కెంతకావాలి చెప్పండి. ప్రత్యేకం తగ్గిస్తాం."

"ప్రత్యేకంకోసం ఎందుకండి తగ్గింపు. ముక్కు మొహం ఎరగరుకదా."

"తమరు పరాచికాలాడితే ఏం చెప్పమండీ! ఏదో వేరం సారం అన్నారు. ఓబస్తా ఏయించమంటారా?"

"ధర చెప్పారు కాదు."

షావుకారు ప్రత్యేకమైనధర చెప్పాడు - మొత్తంమీద పావలా తగ్గించి.

"సరే కృష్ణకాటుక లెలా చెప్పండి."

"మీ కెంతకావాలి చెప్పండి బాబూ."

మహారాజు కొంచెం తటపటాయించాడు.

"ప్రస్తుతానికి అర్ధశేరు ఇవ్వండి. శాంపిల్ చూసి బావుంటే ఓబస్తా పుచ్చుకుంటా తాపీమీద"

"ఒరేయ్! ఈనబేరం మాడరా. నాకు పనుంది" అన్నాడు షావుకారు గుమాస్తాని పిలుస్తూ.

"ఏమిటయ్యా అంత చిరాకు. మహా పుట్లూ పందుములూ అమ్మేవాళ్లా చెప్తున్నావు కబుర్లు"

"చాల్లేవయ్యా! నువు బస్తాలూ అరబస్తాలూ కొనేవాళ్ళనే చేశావు బేరం."

"ఏం! కొనేతాహతు లేదనుకొన్నావా? అంతరం తెలిసి మాటాడు." మహారాజు చరచర బయటకొచ్చాడు. లేనిపోని గొడవ పెట్టుకున్నాడు తను. ఎన్నిసార్లొద్దనుకొన్నా తనకి అలవాటు పోలేదు. చిరాకేసింది - బజారుచెయ్యడం చేతకానందుకు.

ఇంకో కొట్లో కెళ్ళాడు.

"ఎవండీ అక్కుళ్ళు శేరెలాగండీ?"

"రూపాయిన్నర"

"ఓహో! కృష్ణకాటుకలు!"

షావుకారు చెప్పాడు. షావుకారు పది నిముషాలవరకూ విసుకులేకుండా చెప్పాడు. ఏ డెలా గయినా మర్యాదస్తుడే - అనుకున్నాడు మహారాజు. కనీసం ఓ శేరు బియ్యం కొనేద్దామనుకున్నాడు. కానీ రూపాయే ఉందికదా! ఇంత మర్యాదస్తుడి దగ్గర అర్ధశేరుకొంటే బావుండదు; చిన్న బుచ్చుకుంటాడు.

"మళ్లీవస్తానండి - ఆపైన కనుక్కుని"

"మహారాజులారండి."

★ మహారాజూ యువరాజూ ★

మహారాజు నవ్వుతున్నాడు.

"సరేలే. ఈ రూపాయిలో బియ్యం కొనే దేమిటి! సిగ్గుచేటు. ఎవరేనా చూసినా బావుండదు. ఈ పూటకి అదే అప్పో సొప్పో చేస్తుంది."

సంతలో కెళ్ళాడు.

"ఏం చాములూ ఖులాసా? బంగాళ దుంప లెలా?"

"రండి బాబు రండి. ఇయి ముప్పావలా ఇయి రూపాయణా. వంకాయలు ముప్పావలాండి. ఎన్ని ముద్దలు."

"సరేలే. దుంపలిచ్చే ధర చెప్పు."

"రూపాయి చేసుకోండి బాబూ."

"ఆపైన వాకబు చేసుకొస్తానుండు."

"పల్లే బాబయ్యా! నువ్వేనాడు కొన్నావేటి. బేరమాడ్డవేం కాని."

"అందరూ కొనేవాళ్లయితే నీవంటివాళ్లెందుకే అమ్మడానికి. నీ మనవడు చాలు"

వెకిలిగా నవ్వుతూ బయల్దేరాడు.

మళ్ళా బజారురోడ్డున పడ్డాడు మహారాజు. కొత్త కాఫీ తాగితే!...ఛీ! ఇంటి కోసం అని చెంబు తాకట్టెట్టి రూపాయి తెచ్చి అది కొస్తా హోటలువాళ్ల ఎదాన పొయ్యడమా?

మూడు కిరాణాకొట్లలో 80 నిమిషాల సేపు బేరం ఆడి బయటపడ్డాడు. ధరలు మండిపోతున్నాయి...ఏవిటో...తనొక్కడూ కూడా బేరమాడినంత జోరుగా సరుకు కొనలేకపోయాడు. ధరలు మండితేనేం మండకపోతేనేం — విబులం ఉప్పూ, సవాశేరు చింతపండూ కొనడానికి.

అభిమానం ముంచుకొచ్చింది. ఛీ! మరీ చవటాలోచన లొస్తున్నాయి. వెధవది — కో ఆపరేటివ్ బ్యాంకువాళ్లు అప్పేదో తొరగా తగలేస్తే ఈ ఉన్న అప్పులన్నీ ఒక్కసారి తీర్చిపారేసి రెణ్ణెల్ల గ్రాసం కొనిపడేసుకోవచ్చు. నాలుగు రాళ్లు కంటికొస్తాయి. పుత్రవెసిన మూడు చక్రాల సైకిలో అని గోల పెడుతున్నాడు. ఒకటి కొనాలి.

జేబులో రూపాయుంది కదా అన్న ధీమాతో బుచ్చిరాజు గారి ధనరాజు ఇనప కొట్లో కెళ్ళాడు.

"ఏమండీ, మూడు చక్రాల సైకిళ్ళు చూపించండి."

"అదుగో చూడండి."

"కొత్త దిట్టంగా ఉండేది ఒకటేదో మీరే చెప్పండి బాబూ. మా రెండో వాడు రాక్షసివెధవ లెండి. చేతికిచ్చిందల్లా విరిచి అక్కడ పెడతాడు."

బుచ్చిరాజుగారి ధనరాజు ఫెళ ఫెళ నవ్వాడు—పెద్దవాళ్ళూ పెద్దవాళ్ళూ నవ్వుకునే నవ్వది; మేనేజర్లూ మేనేజర్లూ నవ్వే నవ్వది.

"అంతే లెండి. అలాటి కొడుకే ఉండాలి. అయినా సైకిళ్లు పిల్లలు విరవక పోతే డబ్బిచ్చికొన్న మీరు విరుస్తారటండీ."

మహారాజుకి వళ్లు పులకరించింది. "మీ కేవిటండీ కబుర్లు చెప్తారు. చెన్నపట్నం నించీ ఆమధ్య రెండు సైకిళ్లు తెప్పించా. రెండూ విరిచి పెరట్లో పారేశాడు."

"వయసే కదండీ ప్రయోజకుడే. మా వాడు విరవకుండానే వీధులో పారేస్తాడండి. పైగా మా బాబు కొట్లో వున్నాయిగా అంటాడు. అది మాశారో లేదో."

ఇద్దరూ ఫెళ్ళున నవ్వారు మళ్లా. పక్కన నుంచున్న కొట్టు గుమాస్తా జంకుతూ సన్నంగా నవ్వాడు.

అది మేనేజర్లూ మేనేజర్లూ నవ్వుకునే టప్పుడు అర్థంగా తను నవ్వే నవ్వులాటిది. ఇపుడు తనూ షావుకారు సమాన స్థాయిలో నవ్వుతున్నారు గట్టిగా.

నవ్వు పూర్తయేసరికి మహారాజుకి కళ్ళు చెమ్మగిలాయి. నిజంగానే సైకిలు కొనేయ బుద్ధేసింది. జేబులో చూస్తే ఓ రూపాయే ఉంది. కో ఆపరేటివ్ అప్పు పదిరోజుల్దాకా రాదు. సరదా చల్లారిపోయింది.

"సరేలెండి. సాయంత్రం వాడినే తీసుకొస్తా. వాడికి నచ్చింది వాడే ఏరుకుంటాడు."

తక్షణం పదిరూపాయిలేనా సంపాదించి జేబులో వేసుకు తిరగాలని మహారాజు మనసు ఉవ్విళ్ళూరింది. ఒకటో తారీఖు ఇరవై రోజు లుండనగా ఎవడిస్తాడు అప్పు!..

ఘోరాతి ఘోరంగా చితక్కొట్టిన ధరలకి గుడ్డలు అమ్మేస్తున్న శిల్కు ప్యాలెసులో కోరాముల్లు దగ్గర నుంచి గాబర్డీన్ వరకూ బేరమాడి బయటకు తేలేసరికి పదిగంటలయింది. మహారాజుకి విపరీతంగా ఆకలివేస్తోంది. తర్జన భర్జన లేకుండా తెగించి హోటల్లోకి ఎళ్లిపోయాడు.

పదిగంటలయినా ఇడ్లీ సాంబారు ఇంకా ఉండడం చూసి బోలెడు ఆశ్చర్యపడి, ఇడ్లీ తెమ్మన్నాడు - ఉత్త కాఫీ తాగుదామనుకున్న వాడల్లా.

తీరా ఇడ్లీ తినడం మొదలుపెట్టేసరికి పక్కాయన ప్లేటులో పెరుగువడలు మహా అందంగా కనపడ్డాయి.

సరే పెరుగువడలు ఆర్డరు చేసేసరికి, సెర్వరుకి మహారాజు మీద గౌరవం హెచ్చింది. 'ఆనియన్ పెసరట్ రోస్టు స్పెషల్ వేస్తాఁవండి' అంటూ సరదా పడ్డాడు.

సెర్వరు సరదా చూస్తే మహారాజుకి ముచ్చటవేసింది. వాడి ముద్దు చెల్లించక పోతే చిన్నపుచ్చుకుంటాడు.

"సరే పట్రా." అన్నాడు కొత్త ఉషారుగా. ఈ ఉషారు చూసి పెసరట్టులో ఉప్మా వేసి తెచ్చాడు వాడు. ఈ రెండూ బాయింటుట.

పదకొండణాల బిల్లు చెల్లించి చల్లగా ఇవతలకొచ్చాక ఇల్లు జ్ఞాపకం వచ్చింది. హోటలువాడు కొల్లగొట్టాడు. ఇంట్లో

అతిమూత్రవ్యాధి వారం రోజులలో నెమ్మదించును

మూత్రములో అధికముగా చక్కెర పోవుట అతిమూత్రవ్యాధి అంటారు. (Diabetes) ఇది యెంత ఉపద్రవకరమైన వ్యాధి అంటే, దీని పాలబడినవారు ఆరోజు కారోజు మృత్యువుకు ఆసన్నమౌతుంటారు. దీనికి డాక్టర్లు ఇన్సులిన్ ఇన్జెక్షన్ మాత్రమే కనిపెట్టారు. వాటివల్ల వ్యాధి పూర్తిగా నయం కావేకాదు. ఇన్జెక్షన గుణము వున్నంతకాలము మాత్రం చక్కెర తాత్కాలికంగా నిలిచిపోతుంది. ఈజబ్బు లక్షణాలలో ముఖ్యమైనవి దాహం, ఆకలి, తరచుగా చక్కెరతో మూత్రము బయలు వెడలటము. దురద మొదలైనవి. ఈ వ్యాధి ముదిరితే రాచపుండు, కురుపులు, కంటిబొర ఇతర చిక్కులు సంభవించును. వీనస్ ఛారమ్ ఆధునిక శాస్త్రంలో అద్భుతమైన చికిత్స. దీన్ని వాడటం వల్ల వేనకు వేలమంది మృత్యుముఖంనుండి బయటపడ్డారు. దీన్ని వాడితే రెండవ లేక మూడవ రోజునుండే మూత్రములో చక్కెర తగ్గించి అత్యధికమూత్రము గూడ నివారిస్తుంది. మూడు రోజుల తరువాత మీకు బాగా తేలిక యిస్తుంది. దీనికి పత్యం లేదు. ఇన్జెక్షన్ల అవసరం లేదు. ఇంగ్లీషులో వివరములుగల కరపత్రానికి వ్రాయండి. ఉచితంగా పంపుతాము.

50 బిళ్లల బుడ్డి ఖరీదు రు. 6-12-0 లు

ప్యాకింగు పోస్టేజి ఉచితము

వీనస్ రిసెర్చి లేబరేటరీ,

పోస్టుబాక్సు నం. 587, కలకత్తా (A. P.W)



వ్యాసకాశి

(గంగానదికి ఆవలివైపున రామనగర్ కోట. ఈ కోటలోనే వ్యాసలింగం ఉన్నది.)

ఫోటో: వి. సీతారాం. (మద్రాసు)

చిమ్యాపుగింజా బొగ్గుముక్కా లేవన్న విషయం మరిపించి తనని మేపారు పెద్దలు.

“ఛీ” అనుకున్నాడు మహారాజు. ఇంక నిమిషాలు మిగిలింది. అయిన దేలాగా అయింది; వచ్చిన కష్టం రానే వచ్చింది; అందుకని ఓ అణా పెట్టి స్పెషల్ మిఠా కిళ్ళీ, అణాన్నర పెట్టి హైక్లాసు సిగరెట్లు ఒకటి కొన్నాడు.

పక్కకొట్లోకి వెళ్ళి అణన్నరకి దక్కేను పెట్టె, అర్థణా అగ్గిపెట్టె కొనేశాడు. మిగతా అర్థణా ముష్టి వేశాడు.

సిగరెట్ తాగుతూండగా అతనికి ఇల్లు జ్ఞాపకం వచ్చింది. ఇంటిదగ్గర ఏమైపోతోందో. బహుశా తనకోసం చూసి చూసి అవిడె అప్పు తెచ్చి ఉంటుంది. దొరికిందో లేదో! చెంబు తాకట్టు పెడితేగాని తనకే దొరకలేదు అప్పు.

మహారాజుకి రోత పుట్టింది - సంసారం మీదా, తనమీదా కూడా. ఉత్తరక్షణాన పౌరుషం వేసింది. పట్టుదల హెచ్చింది. పది రూపాయిలు కళ్ళచూసేందే కొంప చూడకూడ దనుకున్నాడు. పౌరుష ఊళ్ళో మిత్రులున్నారు. కొళ్ళా వెళ్ళా పడి అయినా అప్పు సంపాయించాలనే పట్టుదలతో ట్రంకురోడు ఎక్కాడు మహారాజు.

పదకొండు గంటలు కొట్టింది...

* * *

యువరాజు కథ

...పదకొండు గంటలు కొట్టింది గడియారం.

గ్రంథాలయం గుమాస్తా తలుపులు మూస్తున్నాడు. నిద్రపోతున్న యువరాజును లేపి ఇంటికెళ్ళమన్నాడు.

‘ఎవరింటికి?’ అన్నాడు యువరాజు ఆవలిస్తూ, బయటకొస్తూ, కళ్ళు తెరుస్తూ. జేబులోని రూపాయిబిళ్ళ గరుకులని ఆప్యాయంగా ప్రగాఢంగా అదిమాడు.

‘నీ జుట్టు చిందరవందరగా ఉన్నా, నీ కళ్ళు లోతుకుపోయినా, నీ బుగ్గలు సొంటలుపడినా నువ్వు బాగున్నావోయ్’ అంది కిళ్ళీకొట్లు అద్దం. ఘాటైన చార్మినార్ దమ్ము లాగాడు యువరాజు. బాగా మెలకువ వచ్చింది. మనస్సు తేలికగా ఉంది. ధీమాగా అడుగు సాగించాడు బజారువైపు.

ఈ రూపాయి ఖర్చు అయిపోయేలోగా ఏదేనా పెద్దపని చేసెయ్యాలని మనసు ఉబలాట పడుతోంది. పదిరూపాయిలు కళ్ళచూడాలి అనుకున్నాడు పెదిమలు బిగించి పళ్ళు కొరుక్కుంటూ.

మనసు ఖులాసాగా, జేబు ఢిలాసాగా

★ మహారాజూ యువరాజూ ★

ఇలా ఉన్నప్పుడే నలుగురినీ చూచి ఉద్యోగాలు అడిగెయ్యాలి. ఇప్పుడు ధీమాగా అడగొచ్చు. వాళ్లు ఉద్యోగం ఇవ్వకపోయినా దర్జాగా హోటలుకిపోయి ఒకటికి రెండు కప్పులు కాఫీతాగేసి నాలుగు సిగరెట్లు కాల్చెయ్యొచ్చు.

రూపాయిబిళ్ళ అంచుని చూపుడు వేలితో తడిమాడు.

శక్తి విజృంభించింది.

ఆలోచనలు ఇనుమడించాయి.

గుమాస్తా ఉద్యోగాలకి ప్రయత్నాలు మానివేశాడు.

ఒక కంపెనీ ఉంది. దాని మేనేజరు సారస్వత ప్రియుడట. కొత్త కథలు రాసే వాళ్ళంటే సరదాట. తనకి కథ రాయటం రాదు. రాదని కాదుగాని ఇంతవరకు రాయలేదు. ఇప్పుడు రాసి...ఎందుకూ—ఎవడిచేతనైనా రాయించి...ఛీఛీ...మంచి ఇంగ్లీషు కాపీకొట్టి...అంతకన్న అనువదిస్తే మేలు - వాడి పేరు గిరాకీతో తన కథ పడుతుంది. అది చూపిస్తే కథలు రాసే మేనేజరుకి అభిమానం పుట్టుకొస్తుంది. తోటి సోదరుడని ఉద్యోగం పారెయ్యొచ్చు సానుభూతితో.

దూసుకుపోయిన కారు వెంటబడ్డ తన కళ్లు, కారులో అమెరికన్ ఇంజనీరునీ, అతని తెలూకు కూతుర్నీ చూశాయి.

చేతిలో ఉన్న చార్మినారు పీకవంక దీక్షగా చూశాడు...

అప్రయత్నంగానే ఇంజనీరు కూతురితో ఇంటర్వ్యూ ఊహించాడు.

రంగురంగుల దృశ్యం కనబడుతోంది.

తను హై హై అని యాంకీయాసతో మాట్లాడేస్తున్నాడు.

ఇంజనీరు కూతురూ, ఆపిల్లనాన్న ముందర ముచ్చటపడి ఆపైన విస్తుపోయారు.

రత్నపురుషవేహం

బంగారు కూర్పుబడినది. మేహము, అత్యుష్ణము, నిక్కాణిక, శుక్లనష్టము. శాలు మాలిక, కాళ్ళతీపులు, ఇతర నరములకు సంబంధించిన వ్యాధులు, మూత్రవ్యాధులు మొదలగు వానిని హరించి బలమును, కాంతిని ఇచ్చును. రెండుడబ్బాలు వాడుము. 20 తు డబ్బా రు. 3-12-0. వి. పి. 1/-

ఇండియన్ మెడిసన్ హౌస్,

లక్ష్మీటాకీసు రోడ్డు-విజయవాడ-2.

'మీ కిదంతా ఎలా పట్టుబడిందండీ!'

'నాకు అమెరికా అంటే చాలా అభిమానం. నేను మీ సినీమాలు తెగచూస్తా. నేను కథ రాశా, అమెరికాకి పంపుతామని.'

'మాకివ్వండి - మేం దాని సంగతి చూస్తాం'

ఇంజనీరు కూతురికి తనురాసిన కథ అందిస్తూండగా చేతులు తగిలినందుకు ఒళ్ళు జలదరించింది యువరాజుకి. ఆ పులుకుతో -

రోడ్డుమీద మామిడీటెంకని విలాసంగా తన్నబోయి కంకర్రాయిని తన్నేశాడు.

ఇంజనీరు కూతురితో ఇంటర్వ్యూనించి హఠాత్తుగా మేలుకొన్నాడు, భూపాల రాగంతో - అబ్బా! అని బొటనవేలు రక్తం చూసుకుంటూ.

దెబ్బకి తలలో నరాలు కంపించాయి. ప్రాణం జిలార్చుకపోయింది.

నడక ఆపి ఓ చెట్టుకి చేరగిలినిలబడ్డాడు.

మండే మధ్యాహ్నం మధ్య నించున్న ఎండినమోడుమీదనించున్న రెండుకాకులు కావుకావు మన్నాయి - అవి అక్కచెల్లెళ్ళు.

'అక్కా అక్కా చూశావే?'

'చూశా చెల్లీ'

'అక్కా ఎవరే ఈ చిన్నవాడు?' అంది కాకి చిన్నది.

'వీడు తెలీదు? ఈ జాతివాళ్లని మనం బోల్డుమందిని చూశాం. మొండికెత్తిన నిరుద్యోగికి గెలుపు గ్యారంటీ అనే రకం.'

'మొహం చూస్తే అలా వుందేం.'

'భుక్తాయాసం, దండయాత్రకి ఉపక్రమణ. పాదం కాల్నా తింటూంటే ఇంగువ ముక్క పంటికింద కొచ్చింది.—చూడలే-ఇప్పుడే ఓ ఇంజనీరు కూతురితో ఇంటర్వ్యూ భోంచేశాడు. కడుపు నిండేలా భోంచేసిన మత్తులో కంకర్రాయిని తన్నాడు. వేలు బద్దలై మేలుకొన్నాడు మళ్ళా—బద్దలైంది వేలుకాదూ, వేలు బద్దలు కాలేదూ అని నచ్చచెప్పుకుని మొండికెత్తుతాడు. ఇలా ఇంటర్వ్యూలు, ఆకలూ భోంచేస్తూ ఉంటాడులే.'

చిన్న కాకికి సరదా పుట్టింది - 'రెట్ట వేస్తే?' అంది ఉత్సాహంతో.

'వేసి చూడు' అంది అక్క అనుభవశాలిలా. చిన్న కాకి రెట్టవేసింది.

యువరాజుకి నెత్తి తడుముకోవాలో, రక్తం కారుతూన్న వేలుని ఓదార్చాలో తెలీలేదు.

ఒక్క క్షణం ఆలోచించి రెండూ మానేశాడు. తిన్నగా పదిగజాల దూరంలో ఉన్న పంపుదగ్గర కెళ్ళాడు.

వేలు కడిగేశాడు.

ఆపైన మెల్లిగా రెట్ట తుడిచేశాడు. మొహం తోమేసుకున్నాడు. ఎండిన ఎర్రటి జుట్టుకి నీళ్లు పట్టించాడు. జేబులోని చిన్న దువ్వెన తీసి అక్కడే తల నున్నగా దువ్వేసుకున్నాడు.

దువ్వుతూండగానే ఈల పాట మొదలెట్టాడు—బాధ మరిచిపోడానికి.

కాఫీ తాగాలనుకున్నాడు కూడా. తిన్నగా ఇంగ్లీషు హోటలు కెళ్లాడు-బాధ అణచుకొని, హాయిలు ఒలకబోస్తూ.

'వీడి దుంపతెగా - పైకేనా చూడలేదే' అంది చిన్న కాకి.

'నే చెప్పలే' అంది అక్క చిరునవ్వుతో.

కాఫీ ఆర్డరు చేసి, 'హాయిగా దేశవాళీ హోటలు కెళ్ళి మసాలా దోశ తినవలసింది' అనుకున్నాడు యువరాజు. గోటిలో తల పెట్టి ఠోకటి...చల్లని మంచినీళ్లు తాగి, కాఫీ కలుపుకుంటూ—'సిగరెట్టు తే' అన్నాడు.

బెయిటరు అణారకం సిగరెట్లు నాలుగూ అణా అగ్గిపెట్టె ఒకటీ పళ్లెంలో తెచ్చి మహా వినయంగా పెట్టాడు బల్లమీద.

కాఫీ మూడణాలు - ఇవి అయిదణాలు మొత్తం అర్ధరూపాయి!!—

బిల్లు ప్లేటులో పెట్టి, ప్లేటు ట్రేలో పెట్టి, తల బిల్లుకి తగిలేటంతగా ఒంచి, బిల్లు బల్లమీద ఉంచాడు - బెయిటరు. నిర్లక్ష్యంగా పొగ వదుల్తూ, రూపాయి ప్లేటులో ఉంచాడు యువరాజు. బెయిటరు - రెండు పావలా కాసులు తెచ్చాడు చిల్లర.

యువరాజు గొంతులో వెలక్కాయ పడింది. వీడికి 'టిప్' ఇవ్వకపోతే పరువు తక్కువ బేవార్సుగాడనుకొంటాడు. పోనీ అణా బేడా ఇద్దామనుకుంటే, దొంగవెధవ రెండూ పావలా కాసులు తెచ్చాడు. అసలు హోటలువాళ్ళూ వీళ్ళూ కుట్ర పన్నారు.

పోనీలెండా అనుకుంటూ ఓ పావలా కాసు అతి నిర్లక్ష్యంగా తీసి జేబులో వేసుకున్నాడు. 'స్ స్' (థ్యాంక్సుకు సంక్షిప్తం) అంటూ అంతకన్నా నిర్లక్ష్యంగా ఆ పావలా తీసుకున్నాడు బెయిటరు.

మండే మధ్యాహ్నం వీధికి మళ్లీ వచ్చేశాడు యువరాజు. ఎండ మండుతోంది. కాళ్ళు కాల్తున్నాయి. నెత్తి మాడుతోంది. ఆకలి వేస్తోంది. బస్సెక్కితే?...అమ్మో. ఉన్నది పావలా ఇందులో బస్సా...చెట్టుమీది చెల్లి కాకికి జాలివేసింది. "పాపం

ఎలాగ?" అంది. అనుభవశాలిని అయిన అక్కగారికి మందహాసం చేసింది.

"దిక్కులేనివారికి దేముడే దిక్కు. పిడికి నేనే దిక్కు. ఖర్చు కాదు; విమానం ఎక్కించేస్తా చూడు." అంది గంభీరంగా.

యువరాజా నడుస్తున్నాడు - ఫోన్ చేసి ఎన్నాళ్ళయిందో లెక్కపెట్టుకుంటూ.

ఎదురుగుండా వయ్యారిభామ ఒకతె వస్తూంది. వెడల్పాటి నల్లఅంచు గల పసుపు పచ్చని చీర కట్టింది. నల్లటి పొట్టి రవిక తొడిగింది. ఎర్రని ముఖమల్ చెప్పులు వేసింది. ఆ ఎండలోనే యథాశక్తి విలాసం ఒలికిస్తూ నడుస్తూంది.

ఇంగ్లీషు హోటలుకి వెళ్తూంది కాబోలు అనుకున్నాడు యువరాజా.

ఇరవై క్షణాలపాటు ఆమెని కాయకస్తులా చూశాడు. యువరాజా. ఇరవయ్యేళ్ళతో క్షణానికి కొత్త అనుభూతి - ఆమడదూరాన ఉన్నది, వచ్చి అతనిమీద వాలింది; లోపల వ్యాపించింది; తనలో ఇముడ్చుకుని పొదువుకుంది...

ఇటువంటిపిల్లతో ఒంటి స్తంభపు మేడలో ఒంటరిగా ఉంటే...

ఇటువంటిపిల్ల అనుకున్నాడే కాని, నిజానికి ఎటువంటిదో అతనికి నిర్ధారణగా తెలియదు. ఎందుకంటే ఆ అమ్మాయి ప్రత్యంగ సౌందర్యమూ అతడిని ఉక్కిరి బిక్కిరి చేసింది. ఆమె ముఖంకూడా సరిగ్గా చూడలేదు. బహుశా పచ్చచీర నల్లఅంచు చూసి ఉండచ్చు. నల్లరవిక మాత్రం ఖచ్చితంగా చూశాడు.

ఆ ఒప్పులకుప్ప, వయారిభామ ఐదు గజాల దూరానికి వచ్చేసింది. ఏదో మహాత్కార్యం చేసెయ్యాలనే ఉద్వేగం ప్రకోపించింది.

యువరాజుని విమానం ఎక్కిస్తానని శపథం పట్టిన వాయసరాజము ఈ క్షణాన రంగభూమికి ఉరికింది. ఎడారివలె పగులుతున్న ఆ మధ్యాహ్నవేళ, ఎండిన మోడులు మినహా సాక్షులులేని ఆ రోడ్డుమీద, నడుస్తున్న వయారిభామ మీదికి వాయసాంగన చెంగున ఎగిరింది. కావుమంది. ఇంచుమించు ఆ పడుచు నెత్తిన నిలచి రెక్కలు టపటప లాడించింది. మళ్లీ కావు కావు అంది.

బావురుమంది వయారిభామ. వెంటనే యువరాజా దుష్యంతుడి పద్ధతిలో ముందుకురికాడు. హాఁహూఁ అంటూ కాకిని బెదరించి తరిమేశాడు.

పమిట సర్దుకుంటున్న వయారిభామ వంపుల సొంపులు క్షణంలో సగం నేపు చూచిన యువరాజులో కొన్ని సున్నితమైన వరాలు - భ్యూజు పైరులా భగ్గునమండి భస్మం అయిపోయాయి.

వయారిభామ వయారవన్నరగా ఛ్యాంఛ్యా అంది. వయ్యారం ముప్పావుగా రోడ్డుమీద పడిఉన్న చేతిసంచి తీసుకుంది. జనం ఎవ్వరూ లేరన్న సంతోషంతో రెట్టింపు వయారం ఒలకపోస్తూ వెళ్ళిపోయింది. వెడలుచున్న భామ పోయగాన్ని వెనకనుంచి అరనిముషంసేపు శ్రద్ధగా చూసిన యువరాజా, పది అడుగులు నడిచేలోగా విమానం ఎక్కి విహారానికి బయలుదేరాడు...

......ఒంటిగంటంపావుకి, ఒక పెద్ద భోజన కాఫీహోటలు పెరటిగుమ్మం వున్న వీధిలోని చిన్న కిళ్లీకొట్టుదగ్గిర విమానం దిగిపోయాడు యువరాజా......ఆకలి విపరీతంగా వేస్తోంది. నీరసంగా ఉంది. కిళ్ళీకొట్టులో వేరుశెనగ ఉండలు ఉన్నాయి. రెండు కొనుక్కు తిని, కాసిని మంచినీళ్లు తాగితే కడుపు చల్లబడుతుంది... కాని ఎవరేనా చూస్తే?...

తెగించి కొనేశాడు రెండు ఉండలు. స్టయిలిష్ గా, వేరుశెనగఉండల పరిశ్రమను ఉద్ధరించేవాడి పోజులో తినడం మొదలెట్టాడు కొట్టుదగ్గిరే నిల్చుని.

గజందూరంలో ఒక హైక్లాసు ముష్టివాడూ, పెద్ద హోటల్లో క్లీనరూ బేరాలాడి ఒప్పందం కుదుర్చుకుంటున్నారు.

'వారానికి అర్ధరూపాయి ఇస్తే భోజనపు హోటలు ఎంగిలాకులన్నీ నువ్వొచ్చే వరకూ ఉంచి నువు రాగానే నీకు పడేస్తా' అంటున్నాడు క్లీనరు.

'అరణాలు చేసుకో' అన్నాడు ముష్టివాడు.

'ఇది 'ఏ' క్లాసు హోటలు తెలుసా! అర్ధరూపాయిస్తే అయిదు రూపాయలు గిడతాయి ఇష్టం ఉంటే చెప్పు.'

'సరే' నంటున్నాడు ముష్టివాడు.

యువరాజా తనమీద తనే జాలిపడ్డాడు. తనని తనే ఏవగించుకున్నాడు. ఈ అధఃపతనానికి తనే బాధ్యుడనుకున్నాడు.

ముష్టివాడిని వెళ్లిపోనిచ్చి క్లీనరుని పిలిచి తమలపాకులు వేసుకోమంటూ అర్ధణా ఇచ్చాడు. విస్తుపోయిన క్లీనరు ఒద్దనే లోగానే మెయిన్ రోడ్డుమీద నడుస్తున్నాడు యువరాజా.

డబ్బులు మూడణాలున్నాయి.

గుండె గతుక్కుమంది హఠాత్తుగా. ఇరవైగజాల దూరంలో తన ఇంటి ఓనరుడు వస్తున్నాడు. కనబడితే దుంప తెంపి ధూపమేస్తాడు. యువరాజా చటుక్కున వెనక్కి తిరిగి బయలుదేరాడు. మూడడుగులు వేసే సరికి అల్లంత దూరంలో——

ఈ యువరాజా ఇపుడు డెన్మార్కు యువరాజా పరిస్థితిలో పడ్డాడు, కొద్ది తేడాతో —— అటు ఇంటివాడిని వరించవరూ - యిటు నాయరు మానవా? అటుకీ ఇటుకీ మధ్య ఒకటి ఎప్పుడూ ఉంటుంది. లేపోతే ఇటూ ఇటూ అనే ప్రస్తావనే లేదు. యువరాజుకి కూడా అటు ఇంటివాడికీ ఇటు నాయరుకీ మధ్య ఒక దారి దొరికింది. మధ్యనున్న కాఫీహోటలులోకి దూరాడు.

"హోమ్లెట్ కూడా ఉండడమూ ఊడ్డమూ అని మధనపడకుండా, చేతికి అందిన డబ్బు తీసుకుని ఒఫీలియాని లేవదీసుకుని దేశాంతరం పోయి వుండచ్చు. తాపీగా దేవుడే సమస్య పరిష్కరించును." అనుకున్నాడు యువరాజా, తన తెలివితేటలకి ఉప్పొంగిపోతూ.

గండం గడిచిందిగానీ కంపు కాఫీ తాగి రెండణాలు హోటలువాడి ఎడాన పొయ్యాల్సి వచ్చింది. బయటకొచ్చి సిగరెట్టు ముట్టించాడు యువరాజా. జేబులో అణా ఉంది.

చరచర పెద్ద పుస్తకాల కొట్లో కెళ్లాడు. విజ్ఞాన సముద్రం! అణువునుంచి బ్రహ్మాండం వరకూ, సిగరెట్లు ఎలా మానచ్చో మూడు సులభపాఠాల్లో నేర్పే అమెరికాయావు పుస్తకం నించి ఆత్మసాక్షాత్కారానుభూతి సిద్ధాంతడానికిమార్గదర్శి వరకూ పుస్తకాలున్నాయి. మానవుడు చూచిన వేల సంవత్సరాల ఘడియల, విఘడియల చరిత్ర గంభీరంగా పరుచుకుని ఉంది.

మానవుడు సృష్టించిన మహా విజ్ఞాన సాగరం మధ్య మానవుడే ఒక చిన్న చేపలా అబగా అంతా ఒక్కసారి జీర్ణంచేసుకోవాలనే ఆరాటంతో తిరుగుతున్నాడు. ఈ దేవాలయంలో ఉన్నంతసేపు మహోద్వేగంతో ఆలోచిస్తాడు. ఉత్తేజితుడవుతాడు. యువరాజా కేవలం ఉక్కిరిబిక్కిరయిపోయాడు. చాలా పుస్తకాలు కొనాలనిపించింది. చదవాలనిపించింది. కొనబోయి సంతపనిచేశాడు. జేబులో అణాకాసు గావుకేక వేసింది - నేనొక్కర్తినే వున్నానోయ్—నా మొహంచూస్తే పుస్తకాలిస్తారు అంటూ——

నాకు తెలుసులే - నువ్వు ఎత్తిపొడవక్కర్లేదు అన్నాడు యువరాజా.

నారసింహ లేహ్యము



బంగారు చేర్చబడినది. మేహము, నికొక్క, నిస్సత్తువ, శుక్ల నష్టమును హరించి బలమును, కాంతిని, వీర్యవృద్ధిని కలిగించు వరప్రసాదము——

20 తు॥ డబ్బి రు. 6-4-0 పోస్టేజి 15 అ.
పి. సి. ఏ. & కంపెని. "ఆయుర్వేదసమాజం" పెరిదేపి- నెల్లూరు జిల్లా.

కాశీ హిందూవిశ్వ విద్యాలయం. (సంస్కృతశాఖ -ఇతరశాఖలు) ఫోటో: సి. సీతారాం. (మద్రాసు)



← పఠనమందిరంలోని ఒకభాగం

మహారాజూ యువరాజూ

చదువుకుందామని బుద్ధి పుట్టి పుస్తకాలుకొనే తాహతులేని యువరాజుకి ఏహ్యత పుట్టుకొచ్చింది.

కనీసం ఒక్క పుస్తకం దొంగిలిస్తే-అన్న ఆలోచనదాకా వచ్చింది. బయటికొచ్చేవాడు అక్కడితో.

గుమ్మందాటుతో పెద్ద బ్రహ్మాండమైన కథ రాయడానికి నిశ్చయించాడు - తిన్నగా అమెరికా పంపివేసే ఒక్కసారిగా ఏపాతిక వేలో వస్తుంది. ఝామ్మని చక్కని ఇంట్లో పెరట్లో స్విమ్మింగుపూలూ, చక్కని పెళ్లాం, మంచిరేడియో, చిన్న జర్మన్ కారూ, ఉంగరాలజుత్తుగల పల్లని తెకలాటి డ్రైవరూ, బొచ్చుకుక్కా, దానికి తోలు గొలుసూ ఏర్పాటు చెయ్యొచ్చు. ఈలోగా వరసగా పజిల్సుకట్టేస్తే మళ్లీ ఏఃషో వచ్చి పడతాయి......

యువరాజుకి ఇంకో తియ్యని అనుమానం ఉంది. అది అస్తమానం రాదు. అసమర్థత కొట్టొచ్చినట్టు జ్ఞాపకంవస్తేనే ఆ ఆశని నెమరు వేస్తాడు.

ఈ తంతు జరిగినపుడు అతనికి ఎన్ని దృశ్యాలో కనబడతాయి...

...ఎక్కడో ఎవడో తన పేరుగలవాడు ఒక పజిలు కడతాడు. తనకు దారిద్ర్యంతో అవమానాలతో బతుకు బరు వనిపిస్తుంది. ప్రేమించిన పడతి వరించదు—డబ్బు లేదని. వాళ్ల నాన్న అంతకన్నా వరించడు—బికారి వెధవ అని. అవమానితుడై ఆత్మహత్యకి పూన్నాడు ముహూర్తం నిశ్చయించుకొంటాడు. ఇంకోగంట టైముందనగా, తన మరణానంతరం తనజీవితపరిధిలో తొంగిచూసిన ఆడా మగా పిల్లా జెల్లా, తనమీద ఎలా జాలిపడతారో టెక్నికలర్ లో ఊహించుకుంటాడు. ఇంతలో పజిలు కంపెనీ వాళ్లు నానా అడావిడిగా వచ్చి తనకి ఫస్టుప్రైజు వచ్చిందని చెప్పి, తన ఆశ్చర్యాన్ని గమనించకుండా, తనమాట వినకుండా, బంపర్ ఆఫరు లక్షరూపాయలూ నెత్తిన అంటకట్టి, పదివేల రూపాయలు తన దగ్గర టిప్ తీసుకు చక్కా పోతారు...

తనకి కసివున్న వాళ్ళు ఉక్కిరి బిక్కిరి అయ్యేట్టుగా తన ప్రైజు వెల్లడిస్తాడు. నిన్న బికారి అని తిట్టిన 'వుడ్ - బి' మావగారు, ఆయన కూతురూ తన్ని శ్రీకరుడని పొగిడి పెళ్ళికి తయారవమంటారు.

ఈలోగా ఎవరి ప్రైజు తనకి పొరబాటు నొచ్చిందో అతన్ని వెతికి పట్టుకుంటాడు తను. నిజంచెప్పి డబ్బు తీసుకోమనేసరికి, అతడు మూర్ఛపోయి లేచి సగం డబ్బు నీకే అని ఇచ్చేస్తాడు.

న్యాయంగా ఆర్జించుకున్న ఈ డబ్బుతో..........

ఇక్కడితో యువరాజు కల ఆపేస్తాడు.

ఈ అనుమానం అతనికి చాలాకాలం నించి వుంది.

ఈసారిమాత్రం యువరాజుకి కొత్త మెరుగైన ఆలోచన వచ్చింది – తనూ కట్టితే మంచిదని.

వెంటనే రోడ్డు మీద అర్ధరూపాయి కాను దొరికేటప్పటికి, విధి వైచిత్ర్యం గురించి బోలెడు ఆశ్చర్యంతో గుండెలు బాదుకుని, శుభస్య శీఘ్ర మనుకున్నాడు. మళ్ళీ మనసు మారకుండానే కిళ్ళీ కొట్టులో పజిలు కాయితం అడిగి పుచ్చుకొని పోస్టాఫీసు కలం సిరాబుడ్డి సహాయంతో నాలుగు జేడ జేడ ఎంట్రీలు నింపాడు. అంతకన్నా ఎక్కువ అనవసరం. ఆత్మవిశ్వాసం గలవాడికి తారున వచ్చి పడాలి ప్రైజు.

అర్ధరూపాయికి పోస్టలు ఆర్డరు కొన్నాక కవరుకి డబ్బులు చాలవని జ్ఞాపకంవచ్చింది.

అలా పెట్టె బుక్ పోస్టులో పంపితే, పోస్టలార్డరుకి రెక్కలొస్తాయి.

పోనీ 8 ఎంట్రీలు పంపుదామంటే మన సొప్పలేదు-మూడు నంబరు మంచిదికాదు. ముత్యం మూడు అనే సామెతి సాయించ లేదు. పైగా ఈ నాలుగోదే తనకు 70 వేలు తెచ్చేది కావచ్చు. అనక పట్టు పీక్కని ఖోరున ఏడవాలి. అలా కానూ పజిలు కాయితం, పోస్టలార్డరూ జేబులో వేసుకుని వేటకెళ్లాడు యువరాజు. కనీసం

ఇలాంటి పరిస్థితి
ఏర్పడినప్పుడు...

చదరంగంఆటలో రాజుకు "షా" చెప్పినప్పుడు రాజును వున్న గడినుంచి మరొక చోటికి మార్చడమో లేక అతని బలగాన్ని అడ్డువేయడమో జరిగితీరాలి కనుక ఆట మొత్తంలో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడుతుంది.

అట్టి స్థితిలో చదరంగపు ఆటలో మేధావి తన కౌశలాన్ని, చాతుర్యాన్ని, దూరదృష్టిని ఉపయోగించాలి. అలాంటిస్థితిలో ఒకకప్పు చక్కని తేనీరుతో సమానమైనది మరొకటి వుండదు.

తేనీరు
మీ చతురతను
నిలబెట్టగలదు

టీ బోర్డు ప్రకటన

PSTB 123

ఉ॥ అంకముజేరి శైలతనయాస్తన దుగ్ధములానువేళ బా
ల్యాంకవిచేష్టఁ దొండమున నవ్వలి చన్గబళింపఁబోయి యా
వంక కుచంబు గాన కహివల్లభహారముఁ గాంచి వేమ్రుణా
ళాంకురశంక నంటెడు గజాస్యుని గొల్తు నభీష్టసిద్ధికిన్

చిత్రకారుడు: అదెళ్ల హనుమంతరావు

★ మహారాజూ యువరాజూ ★

అణా దొరికితే చాలు. తిండి రేపు చూసుకోవచ్చు; ఎనిమిది గంటలయింది. అప్పిచ్చువాడు ఎవడూ కనబడలేదు. కనబడ్డవాడు ఎవడూ అప్పివ్వలేదు.

నీరసం ఎక్కువైపోతోంది. కళ్లు చీకట్లు కమ్ముతున్నాయి. పసుపచ్చా, ఆకుపచ్చా, ముదర నీలంరంగులు కనబడుతున్నాయి. కళ్ళు మూసుకుంటేనేగానీ రోడ్డూ మనుషులూ కంటి కావటంలేదు. తలలో నరాలు ఉండుండి కంపిస్తున్నాయి.

పళ్ళు పటపట కొరికి దవడలు పీకుతున్నాయి. శరీరంలోని ప్రత్యంగమూ యథాశక్తిని బాధపెడుతోంది. విపరీతమైన చలిగాలి వీస్తూంది పైగా వాన మొదలెట్టింది. ఇదే హోల్‌సేల్ బాధ అంటే లోపలా బయటాకూడా హింస, అనుకున్నాడు యువరాజు. పోస్టలార్డర్నీ, పజిలు ఎంట్రీనీ చొక్కా కిందపెట్టి కాపాడుతూ—

అందమైన అమ్మాయిలు విలాసంగా వెళ్తున్నారు. కుర్రవాళ్లు ఈలవేస్తున్నారు. యువరాజు లేని ఉత్సాహం తెచ్చుకుని ఈల వెయ్యబోయాడు, కానీ పెదిమలు వణుకుతున్నాయి (?)

కాఫీ తాగినా బాగుండును. అణాకి టీ వస్తుంది - సిగరెట్లు లేవు. గడ్డం పెరిగింది. పజిలు కట్టాలి. కాళ్లు పీకుతున్నాయి. రూముకి నడవడం అసంభవం...ఇంటివాడి అద్దె...

తల అడ్డంగా తాటించాడు.

ఎదురుగా ఒక చిన్న హోటలుంది. జనం ఆట్టేలేరు.

చరచరనడచి వెళ్ళాడు. డబ్బులబల్ల దగ్గరికి — "చూడండి, నేను డబ్బు పారేసుకున్నా. మాయిల్లు దూరం. మీాకేం అభ్యంతరం లేకపోతే ఈ పోస్టలార్డరు తీసుకుని అర్ధరూపాయిచ్చెయ్యండి..."

"నాదేముందండి - ప్రొప్రయిటర్ని అడగండి. అదుగో ఆయనే" అన్నాడు వాడు గట్టిగా.

ఒళ్లు చచ్చిపోయినట్టయింది. ఎవరూ వినలేదుగదా!

తెగించాడు కాఫీ తాగుతున్న ప్రొప్రైటరుదగ్గరచేరి మెల్లిగా చెప్పాడు.

'మాకెందుకండీఇది - అయినా అరణాలు తీసుకోండి' అన్నాడు.

ఆలోచించడం మానేసి 'ష్యూర్' అన్నాడు యువరాజు.

కృతజ్ఞతాపూర్వకంగా పోస్టలార్డరుతోపాటు తను నింపిన ఎంట్రీకాయితం ఇచ్చాడు - అల్‌కరెక్టు వస్తుందని హామీ ఇస్తూ.

అరణాల్లో రెండణాలు కాఫీ తాగాడు. ఇందాక అణాతో కలిపి ఇంకా అయిదణాలుంది. చార్మినారు సిగరెట్టుపెట్టీ, తెగించేసి అగ్గిపెట్టీ కొనేశాడు. మూడణాలు మిగిలింది. బస్సుకి ఛేపవుతుంది...మాసిన గడ్డంతో, అంతకంటె మాసిన బట్టలతో ఒక పెద్దమనిషి సమీపించాడు.

ఇంగ్లీషులో ఆరంభించి తెలుగుతో ముగించిన అతడి అభ్యర్ధనసారం ఇది. అతని పర్సు పోయిందట. ఇల్లు దూరం. చప్పున వెళ్ళాలి. తనదగ్గర అణాస్టాంపు ఉంది. అది తీసుకుని అణా ఇస్తే...

యువరాజుకి ఏడుపు పొంగుకొచ్చింది. 'ఎటువేపు బస్సెక్కుతారు?' అన్నాడు. నయమే. తూర్పువేపు వెళ్ళే బస్సు. తను వెళ్ళేది పడమటికి—స్టాంపు తీసుకుని అణా ఇచ్చాడు.

ఆయన మళ్లీ ఇంగ్లీషులో బాధపడి వెళ్ళిపోయాడు.

'నేమసలో సేవింగ్సు సర్టిఫికేట్లను కొనండి' అంది బస్సుమీది బోర్డు.

"ఆఁ! ఆఁ! కొన్నామండీ. ఇపుడే" అనుకుంటూ అణాస్టాంపు చూసి నవ్వేడు యువరాజు.

బస్సెక్కి కిటికీదగ్గర కూచున్నాడు - 'అమ్మయ్యా' అని.

బస్సులో కూచుని పది నిమిషాలసేపు మరణించాడు యువరాజు. మెల్లిగా తిప్పు ప్రారంభమయింది. మరో మూడు నిమిషాలకి భరింపరానంతగా తిప్పసాగింది. కణతలు వేడెక్కాయి. ఒళ్ళు కాలిపోతోంది. కళ్ళు భగ్గుమంటున్నాయి. పళ్లు గిట్టకరచుకొని చలి తట్టుకుంటున్నాడు. తను దిగాల్సినచోటు వచ్చింది. బస్సు దిగుతూనే భళ్ళున వాంతి అయింది. జనం చుట్టూ చేరి జాలిపడి, సోడా తాగమని సలహా ఇచ్చారు.

లేచి సోడాకొట్టు కెళ్ళాడు. స్టాంపు బయటకు తీసి మళ్ళా పాఠం అప్పచెప్పబోయాడు. "ఈ అణా స్టాంపు తీసుకుని.."

మతిపోయింది. కళ్లు పెద్దవిచేసి మళ్ళీ పరిశీలించాడు. అది వాడిన స్టాంపు. దాని మీద ముద్రవుంది...

'కొంచెం మంచినీళ్ళు ఇస్తావోయ్. వాంతి అయింది' అన్నాడు.

మొహం కడుక్కుని బయటేరాడు రూముకి.

పది దాటింది.

ఇంటివాడు నిద్రపోయి వుంటాడు. మెల్లిగా రూము చేరితే హాయిగా దుప్పటి కప్పుకుని కమ్మగా ఆలోచించుకుంటూ, ఆకపడుతూ పడుకోవచ్చు—

—తెల్లారకట్టే మళ్ళీ వాడు లేచేలోగా వెళ్లిపోవాలి.

కోళ్ళదొంగ పద్ధతిలోవుంది, అనుకున్నాడు యువరాజు మేడమెట్లెక్కుతూ.

రెండు నిమిషాల అనంతరం వెచ్చగా దుప్పటి కప్పుకుని పడుకున్న యువరాజుకి పొద్దుటి మహారాజు జ్ఞాపకం వచ్చాడు...

* * *

......పదిగంటలకి రోడ్డు కుళాయి దగ్గర పూటుగా నీళ్ళుతాగిన మహారాజుకి పులకమారింది. 'ఎవరో తల్చుకుంటున్నారు' అనుకున్నాడు. రాత్రి తొమ్మిది వరకూ కాలికి బలపం కట్టుకు తిరిగిన మహారాజుకి కానీ అప్పు పుట్టలేదు.

దాదాపు తనకి తెలిసిన పదిమంది 'స్నేహితులు' ఎన్ని బాధలు పడుతున్నారో, వాళ్లదగ్గర ఇవాళ మధ్యాహ్నం దాకా ఉన్న రెండురూపాయలూ ఎలా ఎలా ఖర్చుపెట్టి యాతనలు పడ్డారో సవివరంగా విన్నాడు. సానుభూతి చూపాడు. కొందరికోసం కన్నీళ్లుకూడా కార్చి తన తల తాకట్టుపెట్టేనా వాళ్ళకి అప్పుతెచ్చి పెడతానని హామీలు ఇచ్చాడు.

తొమ్మిదిన్నరకి వానలో నడుస్తూ తన పెళ్ళాం బిడ్డల మీదజాలి పడడానికీ తనని తనే ఏవగించుకోడానికీ ఉపక్రమించాడు.

తనకి పట్టాభిషేకం చేసిన పెద్దల్ని, ఆనాడు చందన తాంబూలాది సత్కారాలందుకుని ఆశీర్వదించిన పెద్దల్ని తిట్టుకున్నాడు. కొంపచేరేసరికి పెళ్ళాం బిడ్డలు మేలుకునుంటే బావుండదు. మొహం చెల్లదు. ఇతడి చెంబేదని పెళ్ళాం అడిగితే ఏం చెప్తాడు!

అప్పుదొరక్కుండలేదు - పిల్లలు వస్తున్నారంటే ఏమనాలి? అందుకే వాళ్లు నిద్రపోయాక తను నిశ్శబ్దంగావెళ్ళి అరుగు మీద పడుకుంటేమంచిది.

పొద్దున్నే లేచి గట్టిగా ప్రయత్నించి - లేపోతే పెద్దమ్మకాళ్లే పట్టుకుని మరో రూపాయి సంపాదించి ఇంటి మొహం చూడొచ్చు. మహారాజుకి ఆకలేసింది. తిరిగి తిరిగి వున్న మీద ఒళ్లు తూలుతోంది. కోటూ పంచా తడిశాయి.

మంచినీళ్లు తాగడానికి రోడ్డు కుళాయి దగ్గర ఆగాడు. ఎవరో మహారాజు విలాసంగా పాడుకుంటూ సైకిలుమీద వస్తున్నాడు. తెలిసినవాడేమో...సైకిలు వెళ్లేవరకూ ఆగి కుళాయి నొక్కాడు. నోరు తెరిచాడు—ఒంగి. ఒక్కసారిగా ఏడుపు పెల్లుబికింది. గట్టిగా ఏడవాలనిపించింది. చుట్టూ చూశాడు. దగ్గరలో ఎవరూ లేరు. కుళాయిగట్టుమీద కూచున్నాడు. రెండు చేతుల్లో మొహంమూసుకుని, భోరున గుండె లవిసేలా నరనరాలూ కదలిపోయి వొళ్ళు కంపించేలా ఏడిచాడు.

నిమిషంసేపు తనఏడుపు తనే విన్నాక కొంచెం బరువు తగ్గింది మరో కెరటం; పొంగింది - కుమిలికుమిలి ఏడిచాడు. వేడి కన్నీళ్ళు ధారాపాతంగా ప్రవహించాయి.

ఎంతోహాయి నిచ్చింది. ఆ ప్రవాహం; ఆ ఏడుపూ, అంతకన్నా భగవంతుడు చెంపలు నిమిరినట్లయింది.

చాలా రోజుల తరువాత ఈ నాడు దేముడు జ్ఞాపకం వచ్చాడు. అప్రయత్నంగా ఆకాశానికి నమస్కరించాడు. వెంటనే అటూ ఇటూ చూశాడు - ఎవరేనా చూశారేమో నని నవ్వొకో బుద్ధేసింది. కానీ నవ్వు రాలేదు.

కాస్త తేలికపడిన మనసుతో చల్లని నీళ్లు పెట్టి ముఖం కడుక్కున్నాడు. పొట్ట పూటుగా నీళ్లు తాగేశాడు.

పులకమారింది.

ఎవరో తలచుకుంటున్నారు గాబోలు అనుకున్నాడు, చొక్కాతో మొహం తుడుచుకుని ఇంటికి బయలుదేరుతూ...

స్వస్తి

వెచ్చగా దుప్పటి కప్పుకుని విప్పారిన కళ్ళతో చీకటిచూస్తూ వెల్లకిలా పడుకున్న యువరాజు మహారాజును గుర్తుకు తెచ్చుకుని, అతనిదే జీవితమనుకున్నాడు. ఎక్కడెక్కడ తిరిగినా కొంప చేరేసరికి 'వచ్చారు' అనడానికి పెళ్లాం 'నాన్నా' అండానికి పిల్లలు...

ఎన్ని కష్టాలున్నా కలోగంజో తాగుతూ ఆనందాన్వేషణలో వున్న సుఖాన్నో, సౌఖ్యాన్వేషణలో వుండే ఆనందాన్నో పొందవచ్చు. 'నా' అన్నవాళ్లుంటారు.

గృహమే కదా స్వర్గసీమా...

సరిగ్గా, అదే సమయానికి ఓరగిలా వేసి ఉన్న తలుపును మెల్లిగాతీసి లోపలకెళ్లి పెళ్ళాం బిడ్డలు నిద్రపోతున్నందుకు దేముడికో దణ్ణం పెట్టుకుని, నిశ్శబ్దంగా మందం కదలకుండా శయనించి కొడిగట్టు దీపాన్ని చూస్తున్న మహారాజుకి యువరాజు గుర్తొచ్చాడు...

—ఏ సంసార తాపత్రయంలేని స్వేచ్ఛాజీవి. పక్షిలా విహరిస్తాడు. ఉంటే తింటాడు, లేపోతే గుక్కెడు నీళ్లుతాగి కడుపులో కాళ్ళెట్టుకు పడుకుంటాడు. చెంగా బెడదావుండదు. అతనిపనే హాయి..

నిద్రకుపక్రమిస్తున్న మహారాజూ యువరాజూ కూడా ఆకారం ఏర్పడని, తమకే అర్థంకాని యీ కోరికలను నెరవేర్చవలసిందని పరమేశ్వరుణ్ణి ప్రార్థిస్తూ ఒకే ముహూర్తాన చేతులు జోడించి మనసా నమస్కరించారు. ★

నపుంసక తైలం
అంగనరములు బలహీనత చెంది చిన్నదైనా తిరిగి యథాప్రకారమై పూర్తి సౌఖ్యమును అనుభవించుటకు 48 ఏండ్లు ప్రఖ్యాతి చెందిన గ్యారంటీ మందు. 1 సీసా రూ 10/-లు. వి. పి. రూ 1-4-0
కావలసినవారు రు. 1/4 ముందుగా పంపేది)
డా॥ రత్నం సన్సు మెడికల్ హాల్, మలక పేటబిల్డింగ్సు, హైద్రాబాదు-(దక్షన్.